ప్రమాదకరంగా వంతెన

- సోమన్‌పల్లి బ్రిడ్జిపై గుంతలు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

మల్హర్: పెదపల్లి–జయశంకర్ భూపాలపల్లి జిల్లాల సరిహద్దు మానేరుపై నిర్మించిన అడవిసోమనపల్లి వంతెన ప్రమాదకరంగా మారింది. పెద్దపల్లి జిల్లా మంథని మండలం అడవి సోమన్‌పల్లి–జయశంకర్ జిల్లా మల్హర్ మండలం కొయ్యూర్ పీవీనగర్ సమీపంలో మానేరు నదిపై ఈ వంతెనను అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పీవీ నర్సింగరావు 1971 సంవత్సరం డిసెంబర్ 2న ప్రారంభించారు. అంతకు ముందు తూర్పు ప్రాంతాలకు వెళ్లాలంటే మంథని మండలం ఆరెంద వెంకటాపూర్ గ్రామంలోని మానేరు మీదుగా పడవల్లో దాటి అప్పటి తాడిచర్ల(నేటి మల్హర్) మండలం వల్లెకుంట గ్రామానికి చేరుకోని ప్రయాణాలు కొనసాగించేవారు. మారుమూల ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధిలో భాగంగా ఈ వంతెన నిర్మాణం చేపట్టారు. ఈ వంతెన నిర్మాణ అనంతరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వర దేవస్థానానికి భక్తుల రాకపోకలతో పాటు, తూర్పు మండలాలకు, భూపాలపల్లి, వరంగల్, ఉమ్మడి కరీనంగర్‌కు రహదారి సౌకర్యం కల్పించడంలో ఈ వంతెన ప్రధానంగా మారింది. సూమరు 53 సంవత్సరాలు క్రితం నిర్మించిన ఈ వంతెన నేడు ప్రమాదకరంగా మారింది. వీటి శాశ్వత మరమ్మతుల గురించి అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు ఉన్నాయి. వంతెన మీద ఉన్న రహదారి సిమెంట్ కొట్టుకపోయి గుంతలు ఏర్పడ్డాయి. వంతెన పిల్లర్ల మధ్య వేసిన ఇనుప రాడ్లు, పట్టీలు ఉడిపోయి పెద్దపెద్ద గుంతలు ఏర్పడ్డాయి. ఇటీవల ఏర్పడ్డ భారీ గుంతల వద్ద తాత్కాలిక చర్యలు చేపట్టిన ఫలితం లేకుండా పోయింది. ప్రయాణికులు ఏమాత్రం ఏమరపాటుగా వెళ్లిన ప్రమాదాలు చోటు చేసుకోనే పరిస్థితి నెలకొంది. ఇరువైపులా సరిహద్దులో వేసిన రోడ్డు సైతం పెద్ద గుంతలు ఏర్పడి, కంకర తెలి భయనకంగా తయారయింది. ఈ వంతెన గుండా ఉన్నతాధికారులు, నాయకులు వందల సార్లు ప్రయాణాలు చేసిన పట్టించుకోవడం లేదని వాహనదారులు వాపోతున్నారు. ఇకనైన సంబంధిత అధికారులు స్పందించి వంతెనకు మరమ్మతులు చేపట్టి ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.


వంతెనపై ఏర్పడిన గుంత

మరమ్మతులు చేపట్టాలి



సోమన్‌పల్లి వంతెనకు అధికారులు వెంటనే మరమ్మతులు చేపట్టాలి. వంతెనపై ఉన్న సింమెట్ తొలిగి పోయి రాడ్లు పైకితెలి పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. ఈ వంతెన మీదుగా ప్రయాణం చేయాంటే భయమేస్తుంది. ప్రమాదాలు జరగక ముందే వంతెనను బాగు చేయించాలి.

– జంగ నారాయణ, పీవీనగర్, కొయ్యూరు, మల్హర్

రాజీవ్‌గాంధీ సేవలు మరువలేనివి


టేకుమట్ల: రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

రేగొండ: మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ దేశానికి అందించిన సేవలు మరువలేనివని మండల అధ్యక్షుడు ఇప్పకాయల నర్సయ్య అన్నారు. మండలంలోని పాండవులగుట్టలో రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను మంగళవారం నిర్వహించారు. రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ సాంకేతిక విప్లవ నిర్మాత అని కొనియాడారు. టెక్నాలజీ, టెలికమ్యూనికేషన్లు, సమాచార సాధన పరికరాలు తీసుకురావడంలో ప్రధాన పాత్ర పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్వరరావు, మాజీ జెడ్పీటీసీ సాయిని విజయ, నాయకులు మోడెం ఉమేష్ గౌడ్, మేకల భిక్షపతి, మైస భిక్షపతి, షబ్బీర్, చిగురుమామిడి కుమారస్వామి, పత్తి తిరుపతి, అశోక్ పాల్గొన్నారు.

టేకుమట్ల: మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు పెరుమాండ్ల క్రాంతి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొటగిరి సతీష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం, ఉపాధ్యక్షుడు మాదం కొమురయ్య, జిల్లా యూత్ అధ్యక్షుడు బండ శ్రీకాంత్, మాజీ వైస్ ఎంపీపీ సట్ల కొమురయ్య, కొయ్యల చిరంజీవి, ఎలబోయిన రాజేందర్, వంగ నరేష్, మచ్చ ప్రభాకర్ పాల్గొన్నారు.


రేగొండ: రాజీవ్‌గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

క్లుప్తంగా

ఎమ్మెల్యేపై కార్యకర్త అభిమానం

- రక్తంతో గీసిన చిత్రపటం బహూకరణ



భూపాలపల్లి రూరల్: ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుపై ఉన్న అభిమానంతో కాంగ్రెస్ కార్యకర్త బుర్ర శివరామ్ తన రక్తంతో ఎమ్మెల్యే చిత్రపటాన్ని గీయించాడు. కాగా, మంగళవారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో చిత్రపటాన్ని ఎమ్మెల్యేకు బహూకరించి అభిమానాన్ని చాటుకున్నాడు.

మంత్రులకు ఘన స్వాగతం



భూపాలపల్లి: జిల్లాలో వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, పురాతన కట్టడాలను తిలకించేందుకు మంగళవారం వచ్చిన మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్కలకు కాంగ్రెస్ రాష్ట్ర, జిల్లా నాయకులు ఘన స్వాగతం పలికారు. కొడవటంచ ఆలయం, కోటగుళ్ల వద్ద మంత్రులకు శాలువాలు కప్పి పుష్పగుచ్చాలు, జ్ఞాపికలు అందజేశారు. నాయకులు లింగంపల్లి వేణు, గాజర్ల అశోక్ పలువురు నాయకులు ఉన్నారు.

బాధ్యతల స్వీకరణ

వెంకటాపురం(ఎం): మండల వ్యవసాయ అధికారినిగా మడూరి శైలజ మంగళవారం బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ ఏఓగా పనిచేసిన మేరుగు కల్యాణి బదిలీపై వెళ్లడంతో వరంగల్ ఏఓగా పనిచేసిన శైలజ ఇక్కడికి వచ్చారు. అదేవిధంగా పాలంపేట ఏఈఓగా పోలెపాక సునీల్‌కుమార్, నల్లగుంట ఏఈఓగా మహిపవన్ బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టారు.

షార్ట్ సర్క్యూట్‌తో వస్తువులు దగ్ధం



మంగపేట: మండలంలోని బోరునర్సాపురం గ్రామానికి చెందిన నిమ్మగడ్డ శ్రీనివాస్‌కు చెందిన ఇంటిలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో వస్తువులు దగ్ధమైయ్యాయి. బాధితుడు తెలిపిన వివరాల మేరకు మంగళవారం సాయంత్రం కరెంటు సరఫరా నిలిచి పోయి కొద్ది సేపటికి రావడంతో వైరింగ్ షార్ట్ సర్క్యూటై పెద్ద ఎత్తున మంటలు వచ్చాయి. దీంతో ఇంట్లో ఉన్న వాషింగ్ మెషిన్, ఫ్రిడ్జి, కూలర్లు, మంచాలు, వంట సామగ్రి పూర్తిగా కాలిపోయినట్లు తెలిపారు. దీంతో సుమారు రూ.2 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని కరెంటు లోడ్ అధికంగా రావడం వల్లనే ప్రమాదం జరిగి ఉంటుందని అనుమానం వ్యక్తం చేశాడు.

'ఆరు గ్యారంటీల అమలులో విఫలం'

శాయంపేట : కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో విఫలం చెందిందని, రుణమాఫీ కాకపోవడంతో రైతులు అయోమయంలో పడుతూ బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారని బీఆర్‌ఎస్వీ రాష్ట్ర నాయకుడు కొమ్ముల శివ ప్రభుత్వంపై మండిపడ్డారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతూ కాలం వెళ్లదీస్తుందన్నారు. అధికారం చేపట్టిన ఎనమిది నెలలు అవుతున్న ఇప్పటివరకు కొంత మంది రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందని, ఇందిరమ్మ ఇండ్ల ఊసేలేదన్నారు. కల్యాణలక్ష్మి పథకంలో తులం బంగారం ఏమైందని, గృహలక్ష్మి పథకంలో మహిళలకు నెలకు రూ.2500 పంపిణీ ఎక్కడ ప్రారంభించారని ప్రశ్నించారు. ధరణి పోర్టల్‌ను భూమాతగా మార్చినప్పటికి భూ సమస్యల పరిష్కారం మాత్రం జరుగలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మాజీ సర్పంచ్ అరికిళ్ల ప్రసాద్, నాయకులు కూతాటి రమేష్, పెంబర్తి భరత్, అరికిళ్ల వెంకట్ పాల్గొన్నారు.

రుణమాఫీపై ఆంక్షలు ఎత్తేయాలి

ఏటూరునాగారం: రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని రైతులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని రైతు వేదిక ఎదుట మంగళవారం పలువురు రైతులు నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి రుణమాఫీలో ఉన్న షరతులు తొలగించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో సారయ్య, యాకూబ్, నారాయణ, చంద్రమౌళి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

కాటారం బంద్ విజయవంతం


నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు

కాటారం: బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడి, హిందూ దేవాలయ ధ్వంసం ఘటనలకు నిరసనగా బీజేపీ, హిందూ సంఘాల ఐక్య వేదిక, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన కాటారం బంద్ విజయవంతం అయింది. మండల కేంద్రంలోని వ్యాపార, వాణిజ్య, వర్తక సముదాయాలు, ప్రైవేట్ పాఠశాలలు, పెట్రోల్ పంపులు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు దుకాణాలు మూసి ఉన్నాయి. బీజేపీ నాయకులు మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో ర్యాలీ నిర్వహించి అనంతరం జాతీయ రహదారిపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరిగిన మారణకాండను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. బీజేపీ జిల్లా నాయకులు భాస్కర్‌రెడ్డి, తిరుపతి, శ్రీశైలం, మంత్రి సునీల్, బొంతల రవి, శివ, నరేశ్, మల్లారెడ్డి, లింగయ్య, బాపురెడ్డి, రాజేశ్, సారయ్య పాల్గొన్నారు.

భారత్ బంద్‌ను జయప్రదం చేయాలి

కాటారం: ఎస్సీ వర్గీకరణను నిరసిస్తూ నేడు(బుధవారం) మాలమహానాడు ఆధ్వర్యంలో నిర్వహించనున్న భారత్‌బంద్‌ను జయప్రదం చేయాలని మాల మహానాడు సీనియర్ నాయకుడు దాసరి దశరథం, జిల్లా అధ్యక్షుడు భూపెల్లి రాజు కోరారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు శాస్త్రీయత లేకుండా ఇష్టానుసారంగా ఉందన్నారు. ఉప వర్గీకరణ చేసే వెసులుబాటును రాష్ట్రాలకు కల్పించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. మాల కులాలు, ఉప కులాలు, రాజకీయ పార్టీల, సంఘాల నాయకులు, వాణిజ్య వ్యాపార, విద్యా రంగాలు సంపూర్ణ మద్దతు ఇచ్చి స్వచ్ఛందంగా బంద్ పాటించాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు సంకె రామ్మూర్తి, అరిగెల అశోక్, భూపెల్లి రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.


కాటారం: మాట్లాడుతున్న నాయకులు

మహాముత్తారం: వర్గీకరణకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నిరసిస్తూ మాల మహానాడు ఆఫ్ ఇండియా, ఇతర సంఘాలు నేడు (బుధవారం) ఇచ్చిన బంద్‌ను విజయవంతం చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు పక్కల రాజబాపు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మాల సోదరులు, ఉద్యోగులు, మేధావులు , నాయకులు మన హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.

నిలిచిన భగీరథ నీటి సరఫరా


లీకేజీలను పరిశీలిస్తున్న నాయకులు

కాటారం: మండల కేంద్రంలోని ఆదర్శనగర్ కాలనీలో వారం రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచిపోయినట్లు కాలనీవాసులు తెలిపారు. నీరు సరఫరా కాకపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు వారు పేర్కొన్నారు. పైప్‌లైన్ లీకేజీ కారణంగా నీరు రాకపోవడంతో కాలనీవాసులు మంగళవారం మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చీమల సందీప్ దృష్టికి తీసుకెళ్లగా పైప్‌లైన్ లీకేజీని పరిశీలించారు. వారు మిషన్ భగీరథ ఏఈఈ రాజశేఖర్‌కు పరిస్థితి వివరించడంతో రెండు రోజుల్లో లీకేజీలను సరిచేసి నీటి సరఫరాను పునరుద్ధరిస్తామని ఏఈఈ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఆత్మకూరి కుమార్, ఎడ్ల సతీశ్, బాపు, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

ఏటూరునాగారం: భీమ్ చిల్డ్రన్ హ్యాపినెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండంలోని పాఠశాలల విద్యార్థులకు ఇన్ఫోసిస్ ప్రతినిధులు వంశీ ముత్యాపు, ఆదిత్య కృష్ణ, సుమత్, హర్ష, యశ్వంత్ మంగళవారం 238 బ్యాగులను పంపిణీ చేశారు. ఈ ఇన్ఫోసిస్, భీమ్ చిల్డ్రన్ హ్యాపినెస్ సెంటర్ బృందం దుడపాక నరేష్, శేషిందర్ రెడ్డి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


బ్యాగులను అందజేస్తున్న బృంద సభ్యులు

వడలతో అలంకరణ

కాటారం: శ్రావణమాస మంగళవారం పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో స్వామి వారు వడలతో మహా అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. బచ్చు అశోక్‌గుప్త ఆధ్వర్యంలో వడలతో స్వామి వారిని అత్యంత సుందరంగా అలంకరించారు. అంతకుముందు ఆలయ పురోహితుడు నిఖిల్ శాస్త్రీ ఆధ్వర్యంలో స్వామి వారికి అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చీర్ల శ్రావణ్‌కుమార్, గౌరవ అధ్యక్షుడు మద్ది నవీన్, పులి అశోక్, దోమల సమ్మయ్య, చీమల రాజబాబు, బొల్లం రాజబాబు, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.


వడలతో అలంకరణలో ఆంజనేయస్వామి

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

కాటారం: హాస్టళ్లలో ఉండే విద్యార్థులు తప్పనిసరిగా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని మండల వైద్యాధికారిని డాక్టర్ మౌనిక సూచించారు. మండల కేంద్రంలోని గిరిజన బాలికల సంక్షేమ కళాశాలతో పాటు మేడిపల్లి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహించారు. విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ప్రత్యేకంగా జ్వరం, రక్తహీనత, కంటి పరీక్షలు చేశారు. వైద్య సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత, హ్యాండ్‌వాష్‌ల గూర్చి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం మండలంలోని అన్ని గ్రామాల్లో డ్రై డే కార్యక్రమం చేపట్టారు. దోమల నివారణ దినోత్సవం సందర్భంగా దోమల వలన సంక్రమించే వ్యాధుల గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిర్మల, హెచ్ఈఓ తిరుపతిరెడ్డి, ఎంఎల్‌ఎచ్‌పీలు తిరుపతి, గీత, ప్రియాంక, ఆప్తాలమిక్ ఆఫీసర్ సత్యనారాయణ, వైద్య సిబ్బంది శ్రీనివాస్, సుజాత, రాజు, సమ్మయ్య, ఏఎన్ఎంలు లక్ష్మి, మనోరమ, జమున, శ్యామల, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

దోమల వ్యాప్తితో వ్యాధులు

పలిమెల: దోమల వ్యాప్తితో ప్రాణాంతకమైన మలేరియా, డెంగీ లాంటి వ్యాధులు వస్తాయని అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రఘురామన్ విద్యార్థులకు సూచించారు. మంగళవారం ప్రపంచ దోమల నివారణ దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని ముకునూరు గ్రామంలోని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలను సందర్శించి, పాఠశాల ఆవరణలో వైద్య శిబిరం చేశారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రఘురామన్ మాట్లాడుతూ.. ఇంటి పరిసరాల్లో, గ్రామ పరిధిలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. ప్రతి మంగళవారం, శుక్రవారం ఖచ్చితంగా డ్రై డే పాటించాలన్నారు. దీంలో భాగంలో ఇంటి అవరణలోని ప్లాస్టిక్ డ్రమ్ములు, గోళాలు, సంపులు, కుండల్లోని నీటిని తొలగించి శుభ్రంగా కడిగి ఆరబెట్టి మళ్లీ నీళ్లు నింపుకోవాలన్నారు. అలాగే ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. విద్యార్థులు భోజనానికి ముందు, భోజనం తరువాత చేతులు కడుక్కోవాలన్నారు. అత్యవసర ఆరోగ్య సమస్య వచ్చినట్లయితే ప్రభుత్వం ఏర్పాటు చేసిన 108 వాహనంను వాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెల్త్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ సోనాజీ, హెల్త్ విజిటల్ లక్ష్మీ, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఏఎన్ఎం లావణ్య, ఆశ శ్రీలత, ఆశ్రమ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


చిట్యాల: విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు


కాటారంలో..


పలిమెలలో..

దోమలపై జాగ్రత్తగా ఉండాలి

చిట్యాల: దోమలతో వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని విద్యార్థినులు వర్షాకాలంలో జాగ్రత్తగా ఉండాలని ఒడితల పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ మౌనిక అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో మలేరియా దినోత్సవం సందర్భంగా వైద్యశిబిరం నిర్వహించారు. విద్యార్థులకు దోమల నివారణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాలకృష్ణ, హెచ్ఈఓ సంజీవరెడ్డి, హెచ్ఎస్ విజిత, సూపర్‌వైజర్ రాజేందర్, ఏఎన్‌యం సుమలత, జయలత, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఎస్సై సూరి

మంగపేట: డ్రగ్స్ నిర్మూలించేందుకు ఈనెల 29న మంగపేట పోలీస్, హోప్ ఎన్జీ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్న టూకె రన్ పోస్టర్లను ఎస్సై టీవీఆర్ సూరి స్థానిక పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని యువతీ, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని టూకె రన్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ టీషర్టు, పార్టిసిపేషన్ సర్టిఫికెట్, ప్రథమ, ద్వితీయ బహుమతులను అందజేయనున్నట్లు తెలిపారు.

'చర్య తీసుకోవాలి'

వెంకటాపురం(కె): ఏటూరునాగారంలో ఎట్టి ప్రకాశ్ నివాసాన్ని తొలగించిన అధికారులపై చర్య తీసుకోవాలని ఆదివాసీ నవ నిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షుడు కోర్సా నర్సింహామూర్తి మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెవెన్యూ అధికారుల ఒత్తిడి వల్లనే ప్రకాశ్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీలో ఆదివాసీ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని అన్నారు. ఆదివాసీలపై అక్రమ కేసులు పెట్టకుండా మంత్రి సీతక్క చూడాలని కోరారు.

ప్రజల మనిషి మంత్రి సీతక్క

మంగపేట: నిత్యం ప్రజా క్షేత్రంలో ఉంటు ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తున్న పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క ప్రజల మనిషి అని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సెక్రటరి ధనసరి సూర్య అన్నారు. మండలంలోని రైతు వేదికలో సీతక్క ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముందు ఆయన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులతో కలిసి మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరానికి వచ్చిన సుమారు 800 మందికి ఫాదర్ కొలంబో ఇన్‌స్ట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ మెడికేర్ జనరల్ ఆస్పత్రి డైరెక్టర్ చిన్నప్పరెడ్డి వారి బృందం మలేరియా, టైఫాయిడ్, డెంగీ, లివర్, గుండె, కిడ్నీ, కాళ్ల నొప్పులు తదితర సమస్యలపై వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జైరాం రెడ్డి, జిల్లా, మండల నాయకులు యానయ్య, ఇస్సార్‌ఖాన్, కర్రి నాగేంద్రబాబు, మురుకుట్ల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సూర్య

నిందితులను కఠినంగా శిక్షించాలి

మంగపేట: కోల్‌కతాలో వైద్యురాలిపై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని పలువురు ఆర్ఎంపీలు కోరారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ.. మండల కేంద్రంలో ఆర్ఎంపీ సంఘం, జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సెంటర్ నుంచి బొడ్రాయి సెంటర్ వరకు కొవ్వొత్తులు పట్టుకుని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆర్ఎంపీ వైద్యుల సంఘం నాయకులు కొత్త శ్రీనివాసరావు, రవీందర్, నరేష్, జ్వాలా ట్రస్టు చైర్మన్ నరేష్, ముకుందం, సందీప్, వంశీ పాల్గొన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న ఆర్ఎంపీలు, ట్రస్ట్ సభ్యులు

మాజీ జెడ్పీ చైర్మన్ జయంతి

ములుగు రూరల్: మాజీ జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్ జయంతి వేడుకలను మండలంలోని మల్లంపల్లిలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. జగదీశ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఎంపీటీసీ మాచర్ల ప్రభాకర్, నాయకులు చీదర సంతోష్, హరినాధ మహ్మద్, మొర్రి రాజుయాదవ్, సురేష్, సంపత్, రాజమౌళి, రాజేందర్, రవి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.


జగదీశ్ చిత్రపటం వద్ద నివాళులర్పించిన గ్రామస్తులు